



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 236 | సోమవారం 16 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# రైతులకు ద్రోహమే

- అమెరికా వాణిజ్య ఒప్పందంపై మోదీ సర్కార్‌పై రాహుల్ దాడి
- ప్రధాని మోదీకి 5 సూటి ప్రశ్నలు సంధించిన రాహుల్
- ఈ ఒప్పందం రైతులకు ద్రోహం చేయడమేనని ఆరోపణ
- జీఎం పంటలు, సోయా, పాల రంగాలపై ప్రభావంపై ఆందోళన
- భారత వ్యవసాయంపై అమెరికా పట్టు సాధిస్తుందని హెచ్చరిక



న్యూఢిల్లీ – సూర్య వాస్తవం

భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, మోదీ ప్రభుత్వంపై తన దాడిని మరింత తీవ్రతరం చేశారు.

- మిగతా 2లో..

# సిద్ధరామయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన డీకే శివకుమార్

- కర్ణాటక కాంగ్రెస్ లో ఊహించని సన్నివేశం
- హావేరీలో సిద్ధరామయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన డీకే
- సిద్ధరామయ్య ప్రజా నాయకుడని కితాబు



2

# కేరళ సీఎంగా మళ్లీ విజయనే

- కేంద్రమాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మణిశంకర్ అయ్యర్ ఆశాభావం

తిరువనంతపురం– సూర్య వాస్తవం

కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా పినరయి విజయన్ కొనసాగుతారని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మణిశంకర్ అయ్యర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ”విజన్ 2031: డెవలప్‌మెంట్ అండ్ డెమోక్రసీ” అనే అంతర్జాతీయ సెమినార్‌ను ఆదివారం ఇక్కడ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సమక్షంలో పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేయడంలో కేరళ అగ్రగామి



స్థానాన్ని చట్టబద్ధంగా కాపాడుకోవడానికి అవసరమైన సవరణలు ప్రతిపాదించబడుతున్నాయని

- మిగతా 2లో..

# ‘హంగ్’పై ప్రత్యేక దృష్టి సారించండి

- ఏ ఒక్కటీ చేజారిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- పార్టీ నేతలు, మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

హైదరాబాద్– సూర్య వాస్తవం

మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఉన్న చోట మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక సజావుగా జరిగిలా అన్ని జాగ్రత్తలు తీసువాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ సమయంలో ‘హంగ్’ వచ్చిన చోట కూడా ప్రత్యేక దృష్టించాలని కోరారు. అందులో ఏ ఒక్కటీ చేజారిపోకుండా చూడాలని మం

- మిగతా 2లో..



# ‘నేనే రాజు నేనే మంత్రి’ అని ఎందుకు అన్నానంటే..!

- తన వ్యాఖ్యలను వక్రీకరించారన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గెలుపు, ఓటములకు బాధ్యత తీసుకుంటాననే అలా చెప్పానని వెల్లడి
- తానెప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్– సూర్య వాస్తవం



‘నేనే రాజు నేనే మంత్రి’ అంటూ తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విపక్ష నాయకులు విమర్శలు గుప్పించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఇటీవల విలేకరులతో పిచ్చాపాటిగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ‘నేనే రాజు నేనే మంత్రి’ అని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తదితరులు విమర్శలు గుప్పించారు. దీంతో రేవంత్ రెడ్డి తాజాగా ఆ వ్యాఖ్యలపై స్పష్టతను ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన అన్నారు. గెలుపు, ఓటమి అన్నింటికీ తానే బాధ్యత తీసుకుంటాననే ఉద్దేశంలో చెప్పానని ఆయన వెల్లడించారు. కానీ దానిని మరోలా అర్థం చేసుకున్నారని తెలిపారు.

సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, సేవకుడిగానే భావిస్తున్నానని

- మిగతా 2లో..



# నేడు ఏపీకి బిల్‌గేట్స్ రాక

2

- పరిపాలనలో టెక్నాలజీ వినియోగంపై పరిశీలన
-- స్వర్ణాంధ్ర విజన్‌పై సీఎం ప్రెజెంటేషన్


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# ప్రకృతిని పరిరక్షించాలి

- గోదావరి, కృష్ణా పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తాం
- ‘శివోహం’లో సీఎం చంద్రబాబు నాయుడు

గుంటూరు – సూర్య వాస్తవం

రానున్న గోదావరి, కృష్ణా పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని గుంటూరుకు సమీపంలోని నంబూరు వద్ద మహాన్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన శివోహం కార్యక్రమానికి ఆయన హాజరై పరమ శివునికి నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ నదులను పరిరక్షించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చని తెలిపారు. నదుల అనుసంధానం, నదులను కాలుష్యం బారిన పడకుండా కాపాడడం ద్వారా ప్రకృతిని పరిరక్షించేందుకు పుష్కరాలు వంటి ప్రత్యేక క్రతువులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 2027లో



గోదావరి, 2028లో కృష్ణా పుష్కరాలు రానున్నాయని, వీటికి ఇప్పటి నుంచే ఏర్పాట్లు ప్రారంభిస్తున్నామని, గోదావరి పుష్కరాలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో చారిత్రక ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. దేవాలయాల సంరక్షణ, నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఆలయాల్లో దూప, దీప నైవేద్యాలకు లోటు లేకుండా నిధులు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో టెక్నాలజీ ద్వారానే

- మిగతా 2లో..



# తెలంగాణలో జనసేన గెలుపు...

- పార్టీ ప్రారంభ రోజులను గుర్తు చేసుకున్న పవన్ కల్యాణ్
- పార్టీ ఆవిర్భవించిన తెలంగాణ గడ్డపై తొలి అడుగు పడిందన్న పవన్ కల్యాణ్
- తొలి నాళ్లను గుర్తు చేసుకుంటే భవిష్యత్తు ఏమిటనే ప్రశ్న ఉండేదని వ్యాఖ్య
- చిన్న విత్తు నుంచే నేల పొరను చీల్చుకుంటే మొలక వేస్తుందన్న జనసేనాని

అమరావతి – సూర్య వాస్తవం

జనసేన పార్టీ ఆవిర్భవించిన తెలంగాణ గడ్డపై తొలి అడుగు పడిందని ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో

- మిగతా 8లో..

# రైతులకు ద్రోహమే

(మొదటిపేజీ తరువాయి)

ఈ ఒప్పందం భారత రైతులకు చేసిన ద్రోహమని ఆరోపిస్తూ, ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రధాని నరేంద్ర మోదీకి ఐదు సూటి ప్రశ్నలు సంధించారు. ఈ వివాదాస్పద ఒప్పందంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల జన్యుపరంగా మార్పు చేసిన (జీఎం) పంటలు, సోయా రైతులపై పడే ప్రతికూల ప్రభావాల గురించి రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రైతులకు అందుబాటులో ఉన్న రక్షణ కవచాలను కేంద్ర ప్రభుత్వం తొలగిస్తోందని ఆరోపించారు. ఈ ఒప్పందం కేవలం నేటి సమస్య కాదని, భవిష్యత్తులో భారత వ్యవసాయ వ్యవస్థపై మరో దేశానికి దీర్ఘకాలికంగా పట్టును అప్పగించడమేనని ఆయన విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ, ప్రధాని మోదీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ ఈ ఐదు ప్రశ్నలను లేవనెత్తారు.

1. డీడీజీ (డిస్టిల్లర్స్ డ్రైడ్ గ్రెయిన్) దిగుమతి చేసుకోవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? అంటే, అమెరికా జీఎం మొక్కజొన్నల నుంచి తీసిన ధాన్యాన్ని మన పశువులకు మేపడమేనా? ఇది మన పాల పరిశ్రమను అమెరికా వ్యవసాయ వ్యవస్థతో అనుసంధానం చేయదా?
2. జీఎం సోయా నూనె దిగుమతులకు అనుమతిస్తే.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మన సోయా రైతుల పరిస్థితి ఏంటి? మరోసారి ధరల పతనాన్ని వారు ఎలా తట్టుకుంటారు?
3. మీరు చెబుతున్న 'అదనపు ఉత్పత్తులు' జాబితాలో ఏముంటాయి? పప్పుధాన్యాలు, ఇతర సున్నితమైన పంటలను కూడా కాలక్రమేణా అమెరికా దిగుమతులకు తెరవాలనే ఒత్తిడికి ఇది సంకేతమా?
4. 'వాణిజ్యేతర అడ్డంకులు' తొలగించడం అంటే ఏమిటి? జీఎం పంటలపై భారత్ తన వైఖరిని నీరుగార్చాలా? సేకరణను బలహీనపరచాలా? లేదా భవిష్యత్తులో కనీస మద్దతు ధర, బోనస్‌లను నిర్వీర్యం చేయాలా?
5. ఒక్కసారి ఈ తలుపు తెరిస్తే, అది ఏటా మరింత పెద్దది కాకుండా ఎలా నివారిస్తాం? రైతులకు తగిన రక్షణ కవచాలు ఉంటాయా? లేక ప్రతి చర్చలోనూ మరిన్ని పంటలను బేరసారాలకు పెడతారా?

ఈ ప్రశ్నలకు జవాబులు ఇవ్వాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

# సిద్ధరామయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన డీకే శివకుమార్

**- కర్ణాటక కాంగ్రెస్ లో ఊహించని సన్నివేశం**

**- హావేరీలో సిద్ధరామయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన డీకే**

**- సిద్ధరామయ్య ప్రజా నాయకుడని కితాబు**

**బెంగళూరు– సూర్య వాస్తవం**

కర్ణాటక రాజకీయాల్లో డీకే శివకుమార్, సిద్ధరామయ్య మధ్య సీఎం పదవి కోసం గత కొంత కాలంగా ఒక రకమైన పోటీ నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, తాజాగా ఓ ఆశ్చర్యకరమైన సంఘటన చోటుచేసుకుంది. కర్ణాటకలోని హావేరీలో జరిగిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నిలువెత్తు విగ్రహాన్ని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్వయంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు ఉందనే ప్రచారానికి పూర్తి చెక్ పెట్టినట్లు కనిపిస్తోంది. సిద్ధరామయ్య నాయకత్వంలో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ విగ్రహావిష్కరణ జరిగింది. పార్టీలో ఐక్యతను, సమష్టి కృషిని ప్రజలకు చాటడమే ఈ కార్యక్రమం లక్ష్యమని డీకే శివకుమార్ స్పష్టం చేశారు. గ్యారంటీ పథకాల అమలులో సిద్ధరామయ్య పోషించిన పాత్రను కొనియాడుతూ, ఆయన చరిత్రలో ప్రజా నాయకుడిగా నిలిచిపోతారని అన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన తర్వాత సిద్ధరామయ్యకు డీకే శివకుమార్ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇద్దరూ ఒకే వేదికపై కనిపించడం, ఒకరినొకరు గౌరవించడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. సిద్ధరామయ్య సైతం తన విగ్రహాన్ని డీకే ఆవిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇది తన వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, కాంగ్రెస్ పార్టీ సమష్టి కృషికి దక్కిన గుర్తింపని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి పదవి రేసులో ఎప్పుడూ పోటీపడే ఈ ఇద్దరు నేతల మధ్య ఇలాంటి ఐక్యతను చూపడం రాష్ట్ర రాజకీయాలకు కొత్త సంకేతంగా మారింది. ఈ విగ్రహావిష్కరణ పార్టీలో ఐక్యతను బలపరిచినట్లు కనిపిస్తోంది.

## 'నేనే రాజు నేనే మంత్రి' అని

# ఎందుకు అన్నానంటే..!

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ప్రజలు తమకు సేవ చేయడానికి ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు. అందుకే రాజకీయ నాయకులు పాలకులుగా భావించుకోవద్దని, సేవకులుగానే ఉండాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపై విపక్షాలు ప్రజలను నిందిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని ఆదేశాలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి తండాలో పాఠశాల భవనాలు ఉండాలని అన్నారు. తండాలకు సోలార్ ప్లాంట్ల ద్వారా కరెంట్ విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని అన్నారు. తాము సంక్షేమంతో పాటు విద్యార్థులకు మంచి విద్య కూడా ఇవ్వాలనుకుంటున్నామని అన్నారు. చదువుకుంటేనే మంచి ఉద్యోగాలు, కీలక పదవులు వస్తాయని అన్నారు.

# ప్రకృతిని పరిరక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)

సంపద సృష్టించగలమని, ఇందులో భాగంగానే ఐటి రంగాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. కొత్తగా క్వాంటం కంప్యూటింగ్, ఎఐ టెక్నాలజీ ద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. టెక్నాలజీతోపాటు ఆధ్యాత్మికతను కూడా పెంపొందించనున్నట్టు తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా శివరాత్రికి ఆలయాలన్ని కిటకిటలాడుతున్నాయన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# కేరళ సీఎంగా మళ్లీ విజయనే

(మొదటిపేజీ తరువాయి)

అయ్యర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. భారతదేశం పట్ల మహాత్మా గాంధీ దార్శనికతను గుర్తుచేసుకుంటూ, పేద పౌరులు కూడా యాజమాన్య భావాన్ని అనుభవించి, దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొనే దేశం గురించి గాంధీజీ కలలు కన్నారని అయ్యర్ అన్నారు. ఈ ఆదర్శం వైపు అత్యంత ప్రశంసనీయమైన పురోగతి కేరళలోని వామపక్షాల పాలనలో సాధించబడిందని ఆయన గుర్తుచేశారు. వికేంద్రీకృత పాలనలో కేరళ సాధించిన విజయాలను అయ్యర్ హైలైట్ చేశారు. కేరళను ప్రజాస్వామ్యంలో దేశం యొక్క ఆచరణాత్మక నాయకుడిగా అభివర్ణించారు. స్థానిక స్వపరిపాలన పట్ల దశాబ్దాలుగా రాజకీయ నిబద్ధత చూపడం ద్వారా కమ్యూనిటీలకు సాధికారత కల్పించడం, సామాజిక ఫలితాలను మెరుగుపరచడం జరిగిందని ఆయన ప్రశంసించారు. కేరళ పనితీరు అనేక సందర్భాల్లో జాతీయ అంచనాలను మించిపోయిందని ఆయన పేర్కొన్నారు.

**మణిశంకర్ అయ్యర్ ప్రసంగ పూర్తిపాఠం..**

భారతదేశం కోసం తన కల గురించి 1931లో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, మహాత్మా గాంధీ ఇలా అన్నారు. "పేదలు కూడా తమ దేశం అని భావించే భారత దేశం కోసం నేను పని చేస్తాను, దాని నిర్మాణంలో వారికి ప్రభావవంతమైన స్వరం ఉంటుంది." మార్క్సిస్ట్ పార్టీ పాలనలో ఉన్న కేరళ, ఈ ప్రకటిత గాంధీ లక్ష్యం వైపు నిజమైన పురోగతి సాధించిన భారతదేశంలోని ఏకైక రాష్ట్రం అని మణి శంకర్ అయ్యర్ అన్నారు. అయితే, ఈ సందర్భం జాతీయ ప్రాముఖ్యత కలిగిన రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ, కాంగ్రెస్‌కు చెందిన తన సహచరులు హాజరు కాకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. సమయ పరిమితిని దృష్టిలో ఉంచుకుని, తాను నేరుగా ప్రధాన సమస్య కు వెళ్తానని ఆయన అన్నారు. మూడు అంచెల పంచాయతీ రాజ్ పాలన సాధనలో కేరళ దేశంలో మొదటి స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. మనతో ఇప్పుడు లేని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆలోచనలు కేరళలో మరే ఇతర రాష్ట్రం లో కంటే సమర్థవంతంగా అమలు చేయబడ్డాయి.

అయితే, అమలులో కేరళ మొదటి స్థానంలో ఉన్నప్పటికీ, చట్టం పరంగా అది రెండవ స్థానంలో ఉందని ఆయన ఎత్తి చూపారు. కేరళకు తన మునుపటి పర్యటనను గుర్తుచేసుకుంటూ, అప్పుడు తాను ఒక నిర్దిష్ట అభ్యర్థన చేశానని చెప్పారు. రమేశ్ కుమార్ కమిటీ నివేదిక ఆధారంగా, కర్నాటక అత్యంత ప్రగతిశీల , ఆధునిక పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించింది. దీనిలో కమిటీ సభ్యుడిగా తాను ప్రతిపాదించిన 38 సవరణలను కూడా చేర్చారు. పంచాయతీ రాజ్ మార్గదర్శకుడిగా విస్తృతంగా పరిగణించబడుతున్న నేటి కార్యక్రమంలో పాల్గొన్న వి.కె. రామ చంద్రన్ ఈ రంగంలో నిజమైన "గురువు" అని ఆయన అన్నారు. థామస్ ఐజాక్‌కు క్షమాపణలు చెబుతూ, ఈ రంగంలో రామచంద్రన్ ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. కేరళలోని అప్పటి స్థానిక స్వపరిపాలన మంత్రి ఈ సూచనలను అంగీకరించారు . ఆయన సిఫారసు చేసినట్టుగా కర్నాటక , కేరళ రెండింటి నుంచి నిపుణులు కమిటీలో పాల్గొన్నారు.

కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా పినరయి విజయనే ఉంటారని విశ్వాసం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి సమక్షంలో తన విజ్ఞప్తిని మణిశంకర్ అయ్యర్ పునరుద్ఘాటించారు. పంచాయతీ రాజ్‌లో కేరళ నంబర్ వన్ స్థానాన్ని ధృఢంగా భద్రపరచడానికి, కేరళ సొంత అనుభవాలు, థామస్ ఐజాక్ అంతర్దృష్టులు , ఆయన అధ్యక్షత వహించిన ఐదు సంపుటాల నివేదిక ఆధారంగా శాసన సవరణలు తీసుకురావాలని ఆయన రాష్ట్రాన్ని కోరారు. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రణాళికా సంఘం పంచాయతీ రాజ్‌ను నిజంగా విశ్వసించిన సమయంలో జిల్లా ప్రణాళికపై వి.కె. రామచంద్రన్ రూపొందించిన నోట్‌కు తగిన పరిశీలన ఇవ్వాలని ఆయన అన్నారు. నేడు దేశంలో పంచాయతీ రాజ్‌ను సమర్థించే స్వరాలు చాలా తక్కువగా ఉన్నాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. అందువల్ల ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఆయన నేరుగా విజ్ఞప్తి చేశారు: "సర్, దయచేసి కాంగ్రెస్ వదిలిపెట్టిన లక్ష్యాన్ని చేపట్టండి." అన్నారు. తన ప్రసంగాన్ని ముగిస్తూ.. "ధన్యవాదాలు, కేరళ అభివృద్ధి చెందాలి."అని అన్నారు.

# తెలంగాణలో జనసేన గెలుపు...

(మొదటిపేజీ తరువాయి)

జనసేన పార్టీ రెండు వార్డులను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. నల్గొండ జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ 14 వార్డులో ఆరూరి విజయలక్ష్మి, మంచిర్యాల కార్పొరేషన్‌లో అగ్గు సాగర్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ ఈ ఫలితాలపై స్పందించారు. ప్రారంభంలో పార్టీ ఏ విధంగా ఉందో ఆయన గుర్తు చేసుకున్నారు. పార్టీ తొలినాళ్లను గుర్తు చేసుకుంటే దారంతా గతుకులు, భవిష్యత్తు ఏమిటనే ప్రశ్న ఉండేదని అన్నారు. చిన్నపాటి ఆసరా కూడా లేదని, అయినప్పటికీ ఏదో కొద్దిగా ఆశ ఉండేదని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను విశ్వసించిన వీరమహిళలు ఝాన్సీలక్ష్మీబాయి స్ఫూర్తిని నింపుకుని ఉద్యమ స్ఫూర్తితో జనసైనికులు ఎలాంటి ఒడిదుడుకులనైనా తట్టుకునేందుకు సన్నద్ధమయ్యారని అన్నారు. తెలంగాణలో 332 చోట్ల పోటీ చేశామని, ఒక కౌన్సిలర్, ఒక కార్పొరేటర్ స్థానం తమకు దక్కాయని అన్నారు. మహా వృక్షమైనా చిన్న విత్తు నుంచే నేల పొరను చీల్చుకుంటూ మొలక వేస్తుందని అన్నారు. విశ్వవిజేత కూడా తల్లి కడుపులో అణువంతే ఉంటాడని అన్నారు. కోటి రతనాల తెలంగాణలో జనసేన విజయ ప్రయాణం లేలేత అడుగులతో మొదలైందని, ఇప్పుడు తాము సాధించిన విజయాలు భవిష్యత్తు ప్రస్థానానికి బలమైన స్ఫూర్తిని ఇస్తాయని అన్నారు. పార్టీ ఉద్భవించిన నేలపై తమకు దక్కిన తొలి విజయం ఇది అని పవన్ కల్యాణ్ అన్నారు. పోరాట పటిమ, సంస్కృతి సంప్రదాయాల శక్తిని, సాహితీ సౌరభాన్ని అణువణువునా నింపుకున్న తెలంగాణ నేల తల్లికి హృదయ పూర్వక పాదాభివందనాలు అంటూ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు ఏపీకి బిల్‌గేట్స్ రాక

**- పరిపాలనలో టెక్నాలజీ వినియోగంపై పరిశీలన**

**- స్వర్ణాంధ్ర విజన్‌పై సీఎం ప్రెజెంటేషన్**

**అమరావతి – సూర్య వాస్తవం**

మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ సోమవారం రాష్ట్రానికి రానున్నారు. తన ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న పనులను పరిశీలించనున్నారు. అలాగే రాజధాని పరిధిలోని ఉండవల్లిలో ఆధునిక పద్ధతుల్లోనూ, టెక్నాలజీ ఉపయోగించి సాగుచేస్తున్న కళ్లం నరేంద్రరెడ్డి నర్సరీ సమీపంలో ఎంపిక చేసిన పొలాలను పరిశీలించనున్నారు. ఆయన పొలం పక్కనే గేట్స్ పర్యటనకు వీలుగా ఏర్పాట్లు చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం 10 గంటలకు విజయవాడ చేరుకుని అక్కడ నుండి నేరుగా సచివాలయానికి వెళ్తారు. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్.. గేట్స్‌తో చర్చించనున్నారు. అనంతరం ఆర్‌టిజిఎస్‌కు చేరుకుంటారు.

ప్రభుత్వ పరిపాలనలో సాంకేతిక పద్ధతుల వినియోగంపై ఆర్‌టిజిఎస్ ద్వారా పరిశీలించనున్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, రియల్‌టైం మానిటరింగ్ వంటి అంశాలను అక్కడ బిల్‌గేట్స్‌కు సిఎం, అధికారులు వివరించనున్నారు. ఇటీవల వాట్సాప్ ద్వారా నేరుగా అందిస్తున్న సేవలనూ తెలపనున్నారు. ముఖ్యంగా రాష్ట్రం ముందుకు తీసుకొచ్చిన స్వర్ణాంధ్ర విజన్–2047 పాలసీపై సిఎం చంద్రబాబు.. గేట్స్‌కు వివరించనున్నారు. అనంతరం పెనుమాక, ఉండవల్లి పరిధిలో సిఎం కార్యాలయానికి సమీపంలో ఉన్న పొలాల్లో ఆధునిక పద్ధతుల్లో నర్సరీ సాగు చేస్తున్న కళ్లం నరేంద్రరెడ్డి పొలానికి వెళతారు. అక్కడ నర్సరీ పెంపకంలో డ్రోన్స్, సాంకేతిక వినియోగం వంటి అంశాలను నేరుగా బిల్‌గేట్స్ పరిశీలించి తిరుగుపయనం అవుతారు. అక్కడ నర్సరీలో గేట్స్ ప్రత్యక్షంగా తిరిగేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. బిల్‌గేట్స్ రాక సందర్భంగా సచివాలయాన్ని సర్వాంగ సుందరంగా తయారుచేశారు. అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డును మందడం వరకూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.ఎడిసిఎల్, సిఆర్‌డిఎ అధికారులందరూ ఈ పనుల్లో నిమగమయ్యారు. ఏర్పాట్లపై కమిషనర్ కన్నబాబు నేరుగా పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రం సెక్రటేరియట్, సీడ్ యాక్సెస్ రోడ్డు, పెనుమాక పరిధిలో గేట్స్ సందర్శించనున్న పొలాన్ని పరిశీలించారు. అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా గేట్స్ రాష్ట్రానికి రావడం ఇది మూడోసారి కావడం విశేషం.

## తెలంగాణలో మొదలైన

# అసలైన రాజకీయం

**హైదరాబాద్ – సూర్య వాస్తవం**

రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు అధికార, ప్రతిపక్ష పార్టీలకు వింత పరిస్థితిని తెచ్చిపెట్టాయి. మెజారిటీ చోట్ల కాంగ్రెస్ జెండా ఎగిరినప్పటికీ, సుమారు 12 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో 'హంగ్' ఏర్పడింది. ఇప్పుడు ఈ మున్సిపాలిటీల్లో పీఠాన్ని దక్కించుకోవాలంటే స్వతంత్ర అభ్యర్థుల మద్దతు అనివార్యంగా మారింది.సాధారణంగా గెలిచిన స్వతంత్రులను తమవైపు తిప్పుకోవడానికి పార్టీలు భారీ ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. కానీ, ఈసారి సీన్ రివర్స్ అయ్యింది. "మద్దతు కావాలంటే మాకే ఛైర్మన్ పదవి ఇవ్వాలి" అంటూ స్వతంత్రులు డిమాండ్ చేస్తున్నారు. తమ పార్టీ గుర్తుపై గెలిచిన సీనియర్లను కాదని, బయటి వ్యక్తికి ఛైర్మన్ పదవి ఎలా ఇవ్వాలో తెలియక కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు తలలు పట్టుకుంటున్నారు.

**క్యాంపు రాజకీయాలు:**

అభ్యర్థులు చేజారిపోకుండా ఉండేందుకు పార్టీలు ఇప్పటికే 'క్యాంపు' రాజకీయాలకు తెరలేపాయి. గెలిచిన వారిని రహస్య ప్రాంతాలకు తరలిస్తున్నారు.అలియాబాద్ (మేడ్చల్ జిల్లా): ఇక్కడ 20 వార్డుల్లో కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 7 స్థానాలు సాధించాయి. ఒక్క సీటు గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి గాదె వెంకటేష్ ఇప్పుడు నిర్ణయాత్మక శక్తిగా మారారు. ఛైర్మన్ పదవి ఇచ్చే పార్టీకే నా మద్దతు అని ఆయన తేల్చి చెప్పారు.జనగామ: ఇక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్ బలబలాలు సమానంగా ఉండటంతో, స్వతంత్ర అభ్యర్థి పొందు కోసం రెండు పార్టీల నేతలు బాహాబాహీకి దిగారు. తనను ఛైర్మన్ చేస్తామంటేనే వస్తానని ఆయన షరతు విధించడం విశేషం.ఒకవేళ భారీ ఆఫర్లు ఇచ్చి స్వతంత్రులకు ఛైర్మన్ పదవి కట్టబెట్టినా, వారు తర్వాత వేరే పార్టీలోకి జంప్ అయితే పరిస్థితి ఏంటన్నది పార్టీల ఆందోళన. ప్రస్తుతం ఈ 'హంగ్' మున్సిపాలిటీల్లో గెలిచిన అభ్యర్థులకు విపరీతమైన డిమాండ్ పెరగడంతో, రాజకీయ సమీకరణాలు గంటగంటకూ మారుతున్నాయి. మరో వైపు కేవలం గద్వాల మాత్రమే కాకుండా వర్ధన్నపేట, చౌటుప్పల్ మున్సిపాలిటీల్లోనూ ఇదే తరహాలో అక్రమాలకు పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, పోలీసులతో బెదిరించి బలవంతంగా తమ పార్టీలో చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ వేధింపులు ఉన్నప్పటికీ ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 16 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ స్పష్టమైన మెజారిటీతో నేరుగా పీఠాలను కైవసం చేసుకుంటోందని వెల్లడించారు.మరో 10 నుంచి 15 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ 'లార్జెస్ట్ పార్టీ' (అత్యధిక సీట్లు సాధించిన పార్టీ)గా అవతరించిందని తెలిపారు.భయంతోనే కాంగ్రెస్ అక్రమ మార్గాలను ఎంచుకుందని, తమ అభ్యర్థులను లాక్కునే ప్రయత్నాలను అడ్డుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.



# అర్ధనారీశ్వరుడుగా బెస్త గెరిగంగమ్మ

**పామిడి–సూర్య వాస్తవం**

పామిడి పట్టణం నందు బెస్తగిరి లో వెలసిన మత్స్యకారుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లికీ ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు వేకువ జమున పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, బిల్వ అర్చన, అష్టోత్ర శతనామావళి, తదితర పూజ కైకర్యాల అనంతరం గంగమ్మ తల్లి భక్తులకు అర్ధనారీశ్వరుని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది అర్ధనారీశ్వరుని అవతారం చూడడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

# నకిలీలలు ఎన్నో...?




- ఆ నకిలీల రక్షణకే అధికారిని ప్రయత్నాలు
- వివాదాస్పదంగా మారిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ తీరు..!
- ఇద్దరు నకిలీ ఉద్యోగుల తొలగింపుపై చర్యలు శూన్యం
- డిఎస్‌సి కమిటీ చైర్మన్‌కి కాకుండా డీఎంఈకి పంపేందుకు ప్రయత్నాలు?
- నకిలీలను రక్షించేందుకే కళాశాల అధికారుల ప్రయత్నాలు?
- కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలు, తొలగింపు పై జిల్లా కలెక్టర్‌దే బాధ్యత
- నేటి వరకు జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పంపని ప్రిన్సిపాల్ విజయశ్రీ
- ప్రిన్సిపాల్, ఏడీలకు ఆ నకిలీ ఉద్యోగులు లక్షల్లో ఆఫర్ ..?
- కలెక్టరుకు కాకుండా డి.ఎమ్.ఈకు ఫైల్ పంపాలని నకిలీల ఒత్తిడి..!
- నకిలీల ఆఫర్‌కు లొంగుతారా? లేక తక్షణమే తొలగించేందుకు జిల్లా కలెక్టర్‌కు పంపుతారా ..?
- వైద్య కళాశాల అధికారుల తీరుపై మండిపడుతున్న విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు.

**అనంతపురం టౌన్ – సూర్య వాస్తవం**

అనంతపురం జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల అధికారుల తీరు వివాదాస్పదంగా మారింది. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఇద్దరు నకిలీ ఉద్యోగుల పై చర్యలు తీసుకోవడంలో ముందడుగు వేయడానికి వెనకడుతున్నారనేది స్పష్టం అవుతోంది. సాక్ష్యాలతో ధృవీకరించిన పత్రాల ఆధారాలు నిరుద్యోగుల తరుపున ఏ ఐ ఎస్ బి నేతలు స్వయంగా ప్రిన్సిపాల్ విజయశ్రీ కి ఇచ్చినా కూడా చర్యలు తీసుకోకపోవడం వెనుక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విషయాన్ని పక్కదారి పట్టించేందుకు సంబంధం లేని డీ ఏం ఈ కి ఫైల్ పంపడానికి సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలు లో నకిలీ ఉద్యోగుల ఉంటే వారిని తొలగించేందుకు జిల్లా సెలెక్షన్ కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్ కి పంపాల్సి ఉంది. కానీ నేటి వరకు కళాశాల ప్రిన్సిపాల్ విజయశ్రీ ఈ ఇద్దరు నకిలీ ఉద్యోగుల పై తొలగింపు కు జిల్లా కలెక్టర్ కి నోట్ ఫైల్ పంపలేదు. మరోవైపు నకిలీ ఉద్యోగుల జాబితా లో ఉన్న ఇద్దరు ఉద్యోగులు లక్షల్లో ముడుపులు అధికారులకు ఆఫర్ చేస్తూ విషయం పక్కదారి పట్టించేందుకు తమ ఫైల్ డీ ఏం ఈ కి పంపాలని ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నకిలీ ఉద్యోగులు ఓబులేసు, మూర్తి, ఆఫర్ ను స్వీకరించి డీ ఏం ఈ కు పంపుతారా లేక తక్షణమే తొలగించేందుకు జిల్లా కలెక్టర్ కు నోట్ ఫైల్స్ పంపుతారా అనేది వేచి చూడాలి. ప్రిన్సిపాల్ తీరుపై నేడు ప్రిన్సిపాల్ సెక్రటరీ కి మరియు విలన్స్ కమీషన్ దృష్టికి తీసుకువెళుతామని ఏ ఐ ఎస్ బి రాష్ట్ర కార్యదర్శి తదితర బృందం పృథ్వి తెలిపారు. ఎ.డిసాయి గ్రేస్ పై గతంలో ఉన్న అవినీతి పై పునఃపరిశీలించి విచారణ జరపాలని కోరుతున్నారు. ఈ ఇద్దరు పై తొలగింపు చర్యలు చేయకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ప్రతినిధులు స్పష్టం చేశారు. అనంతపురం నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

**గతంలో డి.యం.ఈ వివరణ:**

ఈ ఇద్దరు నకిలీ ఉద్యోగుల విషయం గతంలోనే డిఎంఈ దృష్టికి వెళ్లగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యగుల చర్యలపై కలెక్టరే చర్యలు తీసుకోవాలని మాకు సంబందం లేదని గతంలో పనిచేసిన డి. ఏం. ఈ నరసింహన్ ఫిర్యాదు దారులకు పత్రికా విలేకరులుకు చెప్పడం జరిగింది.

కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలు జిల్లా పరిధిలో డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ అధికారులు చేపడతారు. కనుక కంప్యూటెంట్ అథారిటీ కేవలం జిల్లా కలెక్టర్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ మాత్రమే అని ఏవైనా నకిలీలు ఉన్నట్లు అయితే జిల్లా కలెక్టర్ కు నోట్ ఫైల్ పంపి ఉద్యోగుల తొలగింపుకు అనుమతులు తీసుకోవాలని ఆయన తెలిపారు. కేవలం నియామకాల మార్గదర్శకాలు, పోస్ట్ క్వాలిఫికేషన్ పై క్లారిఫికేషన్ కు మాత్రమే రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న గంగమ్మ

- భక్తులు కోరిన కోర్కెలు తీర్చే శ్రీ అనంతపురం గంగమ్మ
- రాయలసీమ ప్రాంతానికే తలమానికం
- 17న చాగలగుట్టపల్లె అమ్మవారు జాగారం
- 18న నిండు తిరుణాల 19న మైల తిరుణాల

**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం**

భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతూ కొంగుబంగారంగా విరాజిల్లుతూ, సంతానం లేని వారికి సంతానాన్ని ప్రసాదిస్తూ, భక్తుల పాలిట కల్పతరువుగా శో బిల్లుతూ, నిత్యారాధనలతో అత్యంత విశేష పూజలందుకుంటున్న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత జాతర రాయలసీమ ప్రాంతానికే తలమానికంగా మారి ప్రతి ఏడాది మహాశివరాత్రి మరుసటి రోజున ప్రారంభమై మూడు రోజులపాటు అత్యంత వైభవంగా, లక్షలాదిమంది భక్తులతో, ప్రత్యేక అలంకరణ తో భక్తులకు దర్శనమిస్తున్న అనంతపురం గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈనెల 17 రాత్రి చాగలగుట్టపల్లె అమ్మవారి జాగారం, 18న నిండు తిరణాల, 19న మైల తిరుణాలగ జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించ తలపెట్టినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు.

**ఆలయ ప్రాశస్త్యం ...**

ఈ ప్రాంత భక్తుల పాలిట కొంగుబంగారమైన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత అనారోగ్యానికి గురైన వారికి అభయమిస్తూ, సంతానం లేని వారికి సంతానాన్ని ప్రసాదిస్తూ, భక్తుల పాలిట కల్పతరువుగా విరాజిల్లుతూ, నిత్యారాధనలతో అత్యంత విశేష పూజలు అందుకుంటున్న గంగమ్మ దేవత అమ్మవారు ఉమ్మడి కడప,అన్నమయ్య జిల్లాలోని లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో కొలువుతీరి ప్రతి ఏటా లక్షలాదిమంది భక్తులతో అంగరంగ వైభవంగా జాతర జరిపించుకుంటుంది. మహాశివరాత్రి పర్వదినం ముగిసిన రెండవ రోజు నుండి జాతర ప్రారంభమవుతుంది. అమ్మవారికి పుట్టినిల్లుగా భావించే కస్తూర్రాజుగారిపల్లె గ్రామంలోని చాగలగుట్టపల్లె నుండి గంగమ్మ దేవత ఉత్సవ విగ్రహాన్ని బ్యాండు మేళాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,బాణాసంచా నడుమ మద్దిరేవుల గ్రామం అప్పలరాజుగారిపల్లె, మార్లవాండ్లపల్లె, మర్రిచెట్టు, చౌటపల్లె ల మీదుగా గంగమ్మ జాతర జరిగే ప్రాంతానికి ఊరేగింపుగా తీసుకొస్తారు. దారి పొడవునా అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ జంతుబలులను ఇచ్చి భక్తులు తమ మొక్కులను తీర్చుకుంటారు. చాగలగుట్టపల్లి అమ్మవారు ఉత్సవ విగ్రహం అనంతపురం గంగమ్మ దేవాలయం ప్రాంగణానికి చేరుకోగానే ఆలయ పూజారులు, ఈడిపల్లె గౌడ భక్తులు చాగలగుట్టపల్లె అమ్మవారికి కల్లు సాంగ్యం తో పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి ఉత్సవ విగ్రహాన్ని ఆలయంలోకి తీసుకువెళ్తారు.తడి బట్టలతో సాష్టాంగ నమస్కారంతో ఉన్న సంతానం లేని మహిళలు మీదుగా చాగలగుట్టపల్లె అమ్మవారి ఉత్సవ మూర్తిని అనంతపురం గంగమ్మ ఆలయంలోకి ప్రవేశింపజేసి, ఆలయం ముందు భాగంలో అమ్మవారికి బోనాలు సమర్పించి జంతుబలులను ఇస్తారు.శిద్దుల పూజతో శిద్దుల ప్రసాదాన్ని సంతానం లేక వరపడిన మహిళలకు అందజేస్తారు. ఇప్పటినుండి జాతర ప్రారంభమై సిడిమాను పూజలతో పాటు, బండలాగుడు పోటీలు, రాత్రికి చాందిని, కుంకుమ బండ్లు తిరగడం, రాత్రికి చెక్కభజన, ఆర్కెస్ట్రా, జబర్దస్త్ టీం తో ప్రత్యేక ప్రోగ్రాం, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చడం అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా చేయడంతో నిండు తిరణాలుగా భావిస్తారు.రెండవ రోజు మైల తిరుణాల రోజున స్థానిక ప్రాంత భక్తులు అమ్మవారికి జంతుబలులను ఇవ్వడం మొక్కులు తీర్చుకోవడంతో పాటు సాయంకాలం చాగలగుట్టపల్లె అమ్మవారు ఉత్సవ మూర్తిని తిరుగు ప్రయాణంలో అమ్మవారి ఇంటికి చేర్చడంతో తిరుణాల పరిసమాప్తం అవుతుంది.





**ఆలయ స్థల మహత్యం**

అనంతపురం గ్రామంలోని ప్యారంవాళ్లపల్లెకు చెందిన ప్యారం బుడ్డారెడ్డి తన మామిడి తోటకు కంచ వేయడానికి కంప తొడుగులు కొట్టి ఎద్దుల బండితో తరలించే ప్రయత్నంలో ఒక కంప తొడుగు ఎంత ప్రయత్నించినా కదలకపోవడంతో ఏడు గాండ్ల ఎద్దులు కట్టి ప్రయత్నించినను లాభం లేకపోయేసరికి, ప్యారం బుడ్డారెడ్డి విచార వదనంతో ఆరోజు రాత్రి ఆలోచిస్తుండగా, మహా మంత్రాది శక్తులు కలిగిన చెల్లు వంశానికి చెందిన యాదవ కులస్తులైన చెల్లు నాగభూషణ, చెల్లు గంగాల పాలకొండు అనే వారు గంగిరెద్దులాట ఆడుకుంటూ ఆ గ్రామానికి చేరుకున్నారు. చెల్లు వంశీయులకు బుడ్డారెడ్డి కంపు తొడుగు విషయం తెలియజేయగా, వారు అక్కడ ఒక మహా శక్తివంతమైన గంగమ్మ దేవత వెలిసి ఉందని తెలియజేశారు. అదే రోజు రాత్రి బుడ్డా రెడ్డికి కూడా కలలో గంగమ్మ దేవత కనిపించి నాపై గల కంపతొడుగు నుంచి ఒక్కొక్క కొమ్మను తొలగించండి,నేను మీకు ప్రత్యక్షమవుతానని అదే స్థలంలో నాకు గుడి నిర్మాణం చేపట్టాలని తెలిపినట్లు పురాణం. అదే గ్రామంలో శ్రీ అనంత వరదరాయులనే దేవతా మూర్తి వెలసి, బుడ్డా రెడ్డికి కలలో కనిపించి తాను గంగమ్మ దేవత శక్తి ముందు ఎదురు నిలవలేనని, కావున, ఎడ్ల బండి సాయంతో దిన్నెపాడు గ్రామానికి చేర్చవలసినదిగా చెప్పారు. బుడ్డారెడ్డి తన ఎద్దుల బండి సాయంతో ఆ ఉత్సవ విగ్రహ మూర్తిని దిన్నెపాడుకు తరలించినట్లు పూర్వీకుల సమాచారం. అనంతరం పేరం బుద్ధారెడ్డి గంగమ్మ దేవత కు గర్భగుడిని నిర్మించగా రాయరం రెడ్లు అసంపూర్తిగా ఉన్న గుడిని నిర్మించి పూర్తి చేశారు. గుడి నిర్మాణానంతరం గంగమ్మ దేవతకి బుడ్డారెడ్డి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తుండగా వారి కుటుంబ సభ్యులు కొద్ది రోజుల్లోనే అనారోగ్యం పాలయ్యారు. దీంతో విచారం వ్యక్తం చేస్తున్న బుడ్డా రెడ్డికి కలలో గంగమ్మ దేవత ప్రత్యక్షమై నా ఉనికిని తెలియజేసిన చెల్లు వంశస్తులకు పూజాది బాధ్యతలు అప్పగించమని, ప్రతి ఏడాది మాఘమాసం శుద్ధ పాడ్యమి నాటి నుండి పాల్గున మాసం, శుద్ధ పాడ్యమి వరకు జాతర కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా తెలియజేసినట్లు సమాచారం. గంగమ్మ దేవత ఆజ్ఞానుసారం బుడ్డారెడ్డి చెల్లు వంశస్తులను పిలిపించి పూజాది బాధ్యతలును అప్పగించి అప్పటినుండి జాతరను ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరిపించడం ఆనవాయితీగా మారింది.18వ శతాబ్దం చివరి కాలంలో కడపను పరిపాలిస్తున్న నవాబులు కూడా గంగమ్మ దేవత శక్తిని గ్రహించి నిత్యం పూజాది కార్యక్రమాలు నిర్వహించడానికి అర్చకులకు 34 ఎకరాల భూములను మాన్యంగా కేటాయించారు.

**గంగమ్మ జాతరకు వచ్చే మార్గాలు**

గంగమ్మ జాతర జరిగే ప్రాంతానికి భక్తులు చేరుకోవడానికి రోడ్డు మార్గం ద్వారా మూడు రహదారుల్లో భక్తులు రావచ్చు. కడప నుంచి రామాపురం ద్వారా జాతరకు చేరుకోవచ్చు. రాయచోటి–కడప జాతీయ రహదారిలో ఉన్న చిట్లూరుకు పడమర వైపు నుండి జాతరకు చేరుకోవచ్చు. లక్కిరెడ్డిపల్లె – రాయచోటి మార్గంలోని మర్రిచెట్టు నుండి తూర్పు వైపున ఉండే రోడ్డు నుండి జాతరకు చేరుకోవచ్చు. లక్కిరెడ్డిపల్లెలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణం ఎదురుగా ఉన్న రోడ్డు నుండి గద్దగుండ్లరాచపల్లి,ఈడిగపల్లె, చౌట పల్లి మార్గాల ద్వారా గంగమ్మ జాతరకు భక్తులు చేరుకోవచ్చు.

**తిరుణాల కార్యక్రమాలు**

ఈనెల 17న మంగళవారం చాగలగుట్టపల్లె లో అమ్మవారి జాగారం. 18న బుధవారం నిండు తిరుణాల అమ్మవారికి సిద్దుల పూజ, శిడిమాను తిరగడం, సర్వదర్శనం, బోనాలు, చాందిని బండ్లు, అమ్మ వారి ఊరేగింపు జరుగును.19న గురువారం మైల తిరుణాల ఊరేగింపుతో గంగ స్నానాలతో, అభిషేకముతో తిరుణాల ముగింపబడును.

**సాంస్కృతిక కార్యక్రమాలు**

18న రాత్రి చెక్కభజన, కోలాటం, ఆర్కెస్ట్రా, జబర్దస్త్ ప్రోగ్రాం వంటి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. యావన్మంది భక్తులు అమ్మవారి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు.

**భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం**



ఈనెల 18, 19 న జరిగే శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ జాతర సందర్భంగా సామాన్య భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నాము. దాతల సహకారంతో భక్తులకు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, నీళ్ల బాటిల్లు అందజేయడానికి ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నాము. మహిళలకు అదనపు స్నానపు గదులు,భక్తులకు మరుగుదొడ్లు ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. జాతరలో ఎక్కడికక్కడ తాత్కాలిక రోడ్లను ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాము. ఆలయ ప్రాకార మండపంతో పాటు గాలిగోపురం ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా రూపొందించేందుకు ప్రత్యేక అలంకరణ చేస్తున్నాము. ఈ ఏడాది టోల్ గేట్లు వసూలు చేయకుండా జాతరకు వచ్చే దుకాణదారుల కు ఇబ్బందులు లేకుండా చేయగలిగాము.

– లక్కిరెడ్డిపల్లి మండలం అన్నమయ్య జిల్లాగంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు ,

**విఐపి పాసులను రద్దుచేసి రూ. 300 టికెట్లను తీసుకొచ్చాము .**



ఈ ఏడాది విఐపి పాసులను రద్దుచేసి వాటి స్థానంలో రూ.300 టికెట్ లను తీసుకొచ్చాము.రూ. 100 టికెట్ లతో పాటు రూ. 10 టికట్ లు, ఉచిత దర్శనాన్ని కూడా భక్తులకు కల్పించే ఏర్పాట్లు చేశాము. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్ లను ఏర్పాటు చేసి చలువ పందిళ్ళను ఏర్పాటు చేయడం జరిగింది. రెండు రోజులపాటు దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసే దిశగా చూస్తున్నాము. సామాన్య భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనాన్ని కల్పించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

శ్రీనివాసులు ఆలయ ప్రత్యేక అధికారి,అనంతపురం గంగమ్మ ఆలయం, అన్నమయ్య జిల్లా

## భోళా శంకరుడికి ప్రత్యేక పూజలు

### - శివాలయంలో భక్తి పారవశ్యం



**తొండూరు – సూర్య వాస్తవం :** మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయంలో భోళా శంకరుడికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని శివయ్యను దర్శించుకున్నారు. శివలింగానికి పాలు, పెరుగు, తేనె, పంచామృతంతో మహా అభిషేకం నిర్వహించారు. అనంతరం పుష్పాలతో అలంకరించి, ప్రత్యేక హారతులు సమర్పించారు. ఆలయం మొత్తం పూలతో, దీపాలతో సుందరంగా అలంకరించబడింది. భక్తులు కొబ్బరికాయలు, పండ్లు సమర్పించి "ఓం నమః శివాయ" నినాదాలతో ఆలయాన్ని మార్మోగించారు. రాత్రి జాగరణ, భజన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. భక్తులకు ప్రసాదం పంపిణీ చేయగా, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్లు, పోలీసులు పర్యవేక్షణ చేపట్టారు. మహాశివరాత్రి వేళ భోళా శంకరుడి ప్రత్యేక పూజలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. మహాశివరాత్రి సందర్భంగా తొండూరు శివాలయంలో భక్తి పారవశ్యం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి

### - అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం





**చక్రాయ పేట – సూర్య వాస్తవం :** చక్రాయపేటలో కొలువైన శివాల యంలో మహా శివరాత్రి సంద ర్భంగా ఏర్పాటు చేసిన మహా శివ రాత్రి ఉత్సవాలలో ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థ సారధి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగాపేర్ల పార్థ సారధి రెడ్డిని ఆలయ నిర్వహకులు ఘన స్వాగతం పలికి దుశాల్వాతో, సత్కరించి పరమేశ్వరునికి అదేవిధంగా కల్యాణ మూర్తుల దగ్గర విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా పేర్ల పార్థసారథి మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగ పురస్కరించుకుని పరమేశ్వరునికి విశేషాలు పూజలు నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని అదేవిధంగా ప్రజలకు పరమేశ్వరుడు సుఖశాంతులు ఆయురారోగ్యాలు కలిగించాలని వేడుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, సుభిక్షంగా జీవించాలి

### మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పండుగను పురస్క రించుకొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, సుభిక్షంగా జీవించేలా దీవించాలని ఆ పరమ శివుడిని ప్రార్థించారు. సహనానికి, త్యాగానికి ప్రతీకగా, సృష్టి లయకారుడైన ఉమామహేశ్వరుడు హిందూ భక్తులచే నిత్య పూజలందుకుంటారని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో కొలిస్తే చాలు సామాన్య భక్తుల కోరికలు తీర్చే 'భోళా శంకరునిగా' భారతీయ ఆధ్యాత్మిక, సామాజిక జీవనంలో పరమశివునిది ప్రత్యేక స్థానం అని అన్నారు. ప్రాణికోటిని రక్షిస్తూ, సృష్టి మనుగడ కోసం గరళాన్ని మింగిన మహాత్యాగి, ఆదియోగి, గరళకంఠుడు ఆ పరమేశ్వరుడు అని కొనియాడారు. ప్రజలకు సుఖశాంతులు ప్రసాదించి, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా దీవెనలు అందించాలని ఆ దేవదేవుడైన పరమేశ్వరుని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రార్థించారు.

## ఎడ్ల బండలాగు పోటీలను ప్రారంభించి తిలకించిన తులసి రెడ్డి

**వీరపు నాయునిపల్లె – సూర్య వాస్తవం :** అనిమెల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆదివారం ఎడ్ల బండలాగు పోటీలు అట్టహాసంగా జరిగాయి. మొదటి బహుమతి రూ.లక్ష, రెండవ బహుమతి రూ.80 వేలు, మూడవ బహుమతి రూ.60 వేలు, నాలుగో బహుమతి రూ.40 వేలు, ఐదవ బహుమతి రూ.20వేలు, ఆరవ బహుమతి పదివేల రూపాయలు కన్సోలేషన్ బహుమతులు పదివేల రూపాయలు ప్రకటించారు. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఎడ్ల బండలాగు పోటీలను ప్రారంభించి ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలని,మనుషుల మధ్య అనురాగాలు, ఆప్యాయతలు, అనుబంధాలు పండుగల ద్వారా పెరుగుతాయని అన్నారు. మహాశివరాత్రి హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగని, మాఘమాసం బహుళ చతుర్దశి నాడు ఈ పండుగ వస్తుందని అన్నారు. మహాశివరాత్రి నాడు శివుడు లింగాకారంలో ఆవిర్భవించినట్లు శివ పురాణం చెబుతుంది. మహాశివరాత్రి నాడే శివపార్వతుల కళ్యాణం జరిగింది. ఈ రాత్రి శివుడు తన ఆనందతాండవాన్ని ప్రదర్శించాడు. లోక కళ్యాణం కోసం మహాశివరాత్రి నాడే శివుడు హాలాహలాన్ని మింగి తన



కంఠంలో దాచుకు న్నాడు. త్రిమూర్తులలో ఒకడైన శివునికి సంబంధించిన పర్వదినమే మహాశివరాత్రి అన్నారు. మహాశివరాత్రి ని భక్తిశ్రద్ధలతో ఆచరించి,జాగరణ చేసి నందీశ్వరుడు, భక్త కన్నప్ప,మార్కండేయులు మొదలుగారు మోక్ష ప్రాప్తి పొందారని ప్రతీతి.సంగమేశ్వర దేవస్థానం అతి



ప్రాచీనమైన దేవస్థానం. ప్రాచీన కాలంలో అగస్త్య మహాముని ఇక్కడ లింగాన్ని ప్రతిష్ఠించాడని పురాణాలు చెబుతున్నాయి. పవిత్ర పాపాగ్ని,మగబీర నదుల సంగమ స్థలంలో దేవాలయం వెలసింది. కాబట్టి దీనికి సంగమేశ్వర దేవస్థానం అన్న పేరు వచ్చింది . ఒకప్పుడు అంగరంగ వైభవంగా వెలిగిన ఈ దేవస్థానం కొన్నా లపాటు మరుగున పడిందని,మళ్లీ ఇటీవల కాలంలో ప్రత్యేకించి సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ నర్రెడ్డి మురళీమోహన్ రెడ్డి కృషి వల్ల మళ్ళీ గత వైభవాన్ని సంతరించుకున్నదని అన్నారు. ఎడ్ల బండలాగుడు పోటీలు ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగాయి.గెలుపు ఓటములు సహజం పోటీలలో పాల్గొనడమే ముఖ్యమని తులసి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ నరెడ్డి మురళీమోహన్ రెడ్డి,మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు నరెడ్డి ప్రసాద్ రెడ్డి, నర్రెడ్డి సదాశివరెడ్డి, రమణారెడ్డి, ప్రథమ బహుమతి ప్రదాత నారపరెడ్డి కృష్ణారెడ్డి,ఎద్దుల యజమాని ప్లవన్ రెడ్డి,విశ్వనాథరెడ్డి,గంగులయ్య,ఈశ్వర్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపి రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, నామా వినయ్, సుబ్బారెడ్డి, నాగిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు

### - పాల్గొన్నా మంత్రి సత్యకుమార్ యాదవ్

**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామానికి దగ్గర వున్నా సేవాగడ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సేవాగడ్‌లో నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలలో పాల్గొని మహారాజ్ ఆలయంలో దర్శనం చేసుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అలాగే మహా భోగ కార్యక్రమంలో కూడా పాల్గొని భక్తులతో కలిసి ఆ ధ్యాత్మిక వేడుకల్లో భాగస్వాములయ్యారు. దేశవ్యాప్తంగా బంజారా సమాజానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిన సేవాగడ్ పుణ్యక్షేత్రంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు అ త్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. సేవాగడ్‌ను సంత్ సేవాలాల్ మహా రాజ్ జన్మస్థలంగా గుర్తించి,అఖిల భారత బంజారా సేవా సంఘ్ ఆధ్వ ర్యంలో 2001 సంవత్సరం నుంచి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.పూజారి రంజిత్ నాయక్ కృషితో 46 ఎకరాల భూమి ని సేకరించి ట్రస్టు పేరిట నమోదు చేయడం ద్వారా సేవాగడ్ అభివృద్ధికి బలమైన పునాది పడింది.అనంత రం ట్రస్టు అధ్యక్షుడు కొర్రా జగన్నాథ రావు నాయకత్వంలో ఆలయాలు, యాత్రికుల వసతిగృహాలు,కల్యాణ మండపం,గెస్ట్ హౌస్,డార్మిటరీ వంటి మౌలిక సదుపాయాలు నిర్మించబడి, నేడు సేవాగడ్ ఒక ప్రముఖ బంజా రా పుణ్యక్షేత్రంగా





రూపుదిద్దుకుంది. సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి పనులు కొనసాగుతూ,లక్ష దీపాలంకరణ వంటి విశిష్ట కార్యక్ర మాల ద్వారా సేవాగడ్ వైభవం మరింత విస్తరించింది.ప్రభుత్వ సహా యం పరిమితంగానే ఉన్నప్పటికీ, బంజారా సమాజం, దాతల సహకారంతో ఈ క్షేత్రం అభివృద్ధి చెందుతున్నది.సేవాగడ్ మరింత అ భివృద్ధి చెంది దేశవ్యాప్తంగా ప్రసిద్ధ బంజారా ఆధ్యాత్మిక కేంద్రంగా ఎద గాలని ఆకాంక్షిస్తూ మంత్రి కార్యక్ర మాలలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులకు కొనుకొండ్ల రాజేష్,రా ష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్‌లు, గుత్తి గుంతకల్ పామిడి బిజెపి నాయకులతో కలిసి బిజెపి వనగంది విజయలక్ష్మి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎఫ్‌సిఐ స్టేట్ డైరెక్టర్, విజిలెన్స్ కమిటీ మెంబర్ పాల్గొన్నారు.

## అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

### - ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి

**పులివెందుల – సూర్య వాస్తవం :** పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాఆఓలమ్మ తల్లికి ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతా భిషేకం, సహస్రనామార్చన, కుంకు మార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించు కోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్న టువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల య నిర్వహకులు ఎండో మెంట్ సిబ్బం ది భక్తులు తదితరులుపాల్గొన్నారు.



# అన్ని వర్గాలకు, అన్ని కులాలకు
# అన్యాయం చేసిన రాష్ట్ర బడ్జెట్

- ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- మాజీ చైర్మన్ రసూల్



**పులివెందుల - సూర్య వాస్తవం :** కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో, మండలిలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రైతులకు, యువతకు, నిరుద్యోగులకు, ఆడబిడ్డలకు, ఎస్సీ, ఎస్టీ,బీసీ, ముస్లిం మైనారిటీలకు అన్యాయం జరిగిందని మాజీ చైర్మన్ రసూల్, వైకాపా తాలూకా అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్, జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్యలు అన్నారు. ఆదివారం పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వారి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రమని, 60 నుంచి 70 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తారని, కాబట్టి బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలన్నారు . గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలకు కట్టుబడి చివరి వరకు పథకాలు అందించడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చేటందుకు సూపర్ సిక్స్ హామీలు ప్రధాన కారణం. అందులో నిరుద్యోగ భృతి,ఆడబిడ్డ నిధి,50 ఏళ్లకే ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలకు పెన్షన్ అనే అంశాలకు ప్రజలు ఆకర్షిత ులయ్యారు అన్నారు.కానీ ఈ మూడు అంశాలను గత బడ్జెట్లలో గాని, ఇప్పటిబడ్జెట్లో గాని పూర్తిగా విస్మరించారు. కూటమి అధికారంలోకి వస్తే ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు చొప్పున, ఏడాదికి 36 వేల రూపాయలు నిరుద్యోగ భృతి కింద ఇస్తామని సూపర్ సిక్స్ హామీలలో చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల పైచిలుకు నిరుద్యోగులు ఉన్నారు.ఆ ప్రకారంగా ఏడాదికి 7200 కోట్ల రూపాయలు నిరుద్యోగ భృతి కింద రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది అన్నారు. ఈ విధంగా కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను నమ్మించి నట్టేట ముంచిందన్నారు. సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీ. 19 - 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు చొప్పున ఏడాదికి 18 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో ఈ మధ్య వయసులో ఉన్న ఆడబిడ్డలు కోట్ల సంఖ్యలో ఉన్నారన్నారు. వీరికి ఏడాదికి కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉంటుందన్నారు. కానీ బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా ఆడబిడ్డలను మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. 50 ఏళ్లకే బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలకు పెన్షన్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. ఎరువులు ధరలు, క్రిమి సంహారక మందులు ధరలు అమాంతంగా పెంచి రైతన్నలను నడ్డి విరుస్తున్నారన్నారు. రైతులు పండించిన బుడ్డ సెనగ దళారులు 5000 రూపాయలతో కొనుగోలు చేస్తున్నారని, ప్రభుత్వం మార్కెట్ యార్డులలో కొనుగోలు మొదలుపెట్టి 6000 రూపాయలతో కొనుగోలు చేయాలని వారన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి వడ్డీ లేని రుణాలు కోటి మందికి ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఈ ప్రభుత్వంలో ఇంతవరకు వడ్డీ లేని రుణాలు మహిళలకు ఒక రూపాయి ఇచ్చిన పాపాన ఈ కూటమి ప్రభుత్వం పోలేదు అన్నారు.

ప్రజల ముందుకు మళ్ళీ మీ నాయకులు వెళ్లాలంటే మీరు చెప్పిన పథకాలను అమలు చేసి ప్రజల దగ్గరికి వెళ్లాల న్నారు. లేకపోతే ప్రజలే మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనగవేశ్వర స్వామి సన్నిధిలో బీటెక్ రవి ప్రత్యేక పూజలు

- బండలాగుడు పోటీలు ప్రారంభించిన బీటెక్ రవి





**పులివెందుల - సూర్య వాస్తవం :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పులివెందుల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొనగవేశ్వర స్వామి ఆలయంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించు కుని, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. అనంతరం, పుష్పగిరి పాఠశాల కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలను బీటెక్ రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అక్కులగారి విజయ్ కుమార్‌రెడ్డి, హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష, నల్లాగారి భాస్కర్ రెడ్డి, పులివెందుల మండల టీడీపీ ఇంచార్జ్ జగన్ మోహన్ రెడ్డి, లోమడ జయ కుమార్, గంగాధర్ యాదవ్ కడపజిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు రామగంగి రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు
## నిర్వహించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** పట్టణంలోని చెక్ పోస్ట్ దగ్గర వెలసిన శివాలయంలో ఆదివారం శివరాత్రి పండుగను పురస్కరించుకొని రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంకు విచ్చేసిన భక్తులకు ప్రజలకు టిడిపి సీనియర్ నాయకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డి, రంజిత్ రాయల్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రజలందరూ సుఖ సంతోషాలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్లి సర్పంచ్ నాగార్జునాచారి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న
# నాగరాజును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

- క్యాన్సర్ రోగులకు ప్రభుత్వం వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి
- తీవ్రమైన క్యాన్సర్ ఉన్న వారికి ప్రభుత్వం సదుపాయాలు కల్పించాలి
- కర్నూలు జిల్లా అధ్యక్షులు, పత్తికొండ నియోజకవర్గ బాధ్యులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** కర్నూలు జిల్లా, పత్తికొండ నివాసి నాగరాజు తీవ్రమైన ఎముకల క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం పూర్తిగా పనిచేయలేని పరిస్థితిలో ఉన్నారు, నాగరాజు తనను ప్రభుత్వం ఆదుకోవాలి అని నిరవధిక దీక్ష చేపట్టారు. వారికి కర్నూలు జిల్లా అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ మద్దతు తెలిపి వారు మాట్లాడుతూ ముప్పై నాలుగు ఏళ్ళ యువకుడు ఇద్దరు చిన్న కుమారులతో కుటుంబానికి స్థిరమైన ఆదాయం లేకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటివరకు ఆయనకు ప్రభుత్వ పించన్ మంజూరు కాలేదని తెలిసి ఎంతో బాధ కలిగింది అని అన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అత్యవ సరంగా పరిగణించి సంబంధిత అధికారులు తక్షణమే వికలాంగ/ఆరోగ్య పించన్ మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వ వైద్య పథకాల కింద పూర్తి చికిత్స , అవసరమైన ఆర్థిక సహాయం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్ రోగులకు ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పించి వారికి సదుపాయాలు కల్పించాలి అని కోరారు. మానవత్వ దృక్పథంతో ప్రభుత్వం స్పందించి నాగరాజు కుటుంబానికి భరోసా కల్పించాలని విన్నవించారు.

# కాశి విశ్వేశ్వరుని ఆలయంలో
# మహా శివరాత్రి వేడుకలు

- కమనీయంగా శివపార్వతుల కళ్యాణం
- భక్తుల సహకారంతో అన్నదానం





**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద వెలసి ఉన్న అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు హర స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయా స్తమాన కాశీ విశ్వేశ్వరునికి పంచామృత విశేష అభిషేకాలు అనంతరం ప్రత్యేక అలంకారంలో కాశీ విశ్వేశ్వరుడు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కోలాటం భజన తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తజన సందోహాన్ని ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తుల సహకారాలతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మహాశివరాత్రి పండుగ జాగారాన్ని పురస్కరించుకొని రాత్రి 7:30 నుండి శివపార్వతుల కళ్యాణం ఉభయ దారులచే వేద పండితులచే కళ్యాణం కమనీయంగా సాగింది. పై పూజా కార్యక్రమాలకు భక్తులు వేల సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న
# బన్నీ మస్తాన్ కూచిపూడి బృందం



**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం :** శ్రీశైలం భ్రమరాంబా మల్లికార్జున స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 2026 ఫిబ్రవరి 8 నుంచి 18 వరకు 11 రోజుల పాటు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 13వ తేదీ అన్నమయ్య జిల్లా పీలేరులోని శ్రీ కృష్ణ డ్యాన్స్ స్టూడియో బన్నీ మస్తాన్. కూచిపూడి ..బృందం ఆధ్వర్యంలో.. బ్రహ్మోత్సవాల లో పాల్గొన్నారు ఈ క్రమంలో ఆలయ అధికారులు, ఛైర్మన్ రమేశ్ నాయుడు, ఈవో శ్రీనివాసరావులు ప్రత్యేంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను సర్టిఫికెట్‌లు స్టూడెంట్స్‌కు. అందజేశారు.

# విశేష పూజలందుకున్న
# భోగేశ్వరస్వామి, నగరేశ్వర స్వామి







**పామిడి- సూర్య వాస్తవం :** స్థానిక మండల పరిధిలో ఉన్నటువంటి వివిధ ఆలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ఈవో కృష్ణయ్య పర్యవేక్షణలో ఆలయాలన్నీ ఆధ్యాత్మిక వైభవానికి అద్దం పట్టినట్టు సుందరంగా రూపుదిద్దుకున్నయి ఆలయాలులో వేకువ జాము నుంచి పురాతన భోగేశ్వరాలయము, నగరేశ్వర దేవాలయశీ,దత్తాత్రేయ స్వామి దేవా ఆలయాల్లోను అర్చకులు స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్రనా మార్చన, బిల్వ అర్చన, అష్టోత్ర శతనామావళి, తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు దర్శనమిచ్చారు భక్తాదులు తండోపతండాలుగా స్వామివారిని దర్శించుకున్నారు.

# జాతరకు వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

- నాయకులను, అధికారులను ఆదేశించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- అనంతపురం గంగమ్మ తల్లి జాతర ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** ఈ నెల 17, 18, 19 తేదీలలో జరగబోవు శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ జాతరలో భక్తులకు అన్ని సదుపాయాలను కల్పించాలని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం అనంతపురం గంగమ్మ తల్లిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి ఆలయ పూజారులు, ఆలయ చైర్మన్ వెంకటేశ్వరయ్య లు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఫిబ్రవరి 18, 19 తేదీలలో అనంతపురం శ్రీ గంగమ్మ జాతర జరగనుంది. జాతర సందర్భంగా వివిధ శాఖల అధికారులతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు, మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత జిల్లా స్థాయి అధికారులను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. గంగమ్మ జాతర నిర్వహణ పై మీడియాతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడారు. ఫిబ్రవరి 18,19 తేదీలలో జరిగే అనంతపురం గంగమ్మ జాతరను కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది జాతరలో దుకాణాలు ఏర్పాటు చేసే వారి సౌకర్యార్థాన్ని దృష్టిలో ఉంచుకొని గేటు వసూలను రద్దు చేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది మహిళా భక్తులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని కడప, అన్నమయ్య జిల్లాల నుంచి గంగమ్మ జాతర కు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నా మన్నా రు. భక్తులను దృష్టిలో ఉంచుకొని అందరికీ అమ్మవారి దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి ప్రసాదాలను అందజేస్తామని చెప్పారు. జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గంగమ్మ జాతర విజయవంతం కోసం అధికారులు సహకరించాలని మంత్రి రాంపసాద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు టిడిపి మండల ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, ఆలయ కార్యవాహణాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం డైరీ ఆవిష్కరణ



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం డైరీని ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యాశాఖకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ 308 కోట్ల రూపాయలు కేటాయించారని ఆయన అన్నారు. విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నాడని ఆయన అన్నారు. రాబోయే కాలంలో విద్య వ్యవస్థ ఎంతో మార్పు చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కన్వీనర్ వీరాంజనే యులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్ర, పవన్, శంకర్, శ్రీనివాసులు, రామకృష్ణ శివరామకృష్ణ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి రోజున సేవా కార్యక్రమాలు





**వేంపల్లె - సూర్య వాస్తవం:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్‌కే వ్యాలీలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 11, 15 ఆధ్వర్యంలో గండి, చక్రాయపేట ప్రాంతాలలోని వీరభద్ర స్వామి ఆలయంలో, సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భక్తులు క్రమబద్ధంగా క్యూ లైన్‌లో దర్శనానికి వెళ్లేలా నియంత్రణ చేపట్టడంతో పాటు, ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ గోవర్ధన్, సుబ్బారాయుడు పాల్గొని వాలంటీర్లను ప్రోత్సహిస్తూ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మహాశివరాత్రి సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందించిన సేవలను అభినందిస్తూ, వారి అంకితభావం ప్రశంసనీయమని తెలిపారు.

# భక్తి, చరిత్ర, సంప్రదాయాల సమ్మేళనంగా మహాశివరాత్రి వేడుకలు





**వేముల - సూర్య వాస్తవం:** ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలు శివన్నామ స్వరంతో మార్మోమోగాయి. ఆదివారం తెల్లవారుజామున నుంచే భక్తులు శివాలయాలకు తరలివచ్చి పరమ శివునికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. మండలంలోని భూమయ్యగారిపల్లె వద్ద గల శివాలయం, వేముల్లోని తిరుమలయ్య గుట్టపై వెలసిన శివాలయం, నల్లచెరువు పల్లె వద్ద గల మోపూరు బైరేశ్వర స్వామి శివాలయంలో ఆలయ అర్చకులు తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి త్యాగారానికి వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ నిర్వాహకులు జాగరణ, భజనలు, శివతాండవ స్తోత్రాల పఠనాలతో ఏర్పాటు చేయడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నల్లచెరువు పల్లె సమీపంలో మోహనాచలం పర్వతంపై వెలసిన మోపూరి భైరవేశ్వర స్వామి దేవస్థానం వద్ద భక్తుల రద్దీ ప్రత్యేకంగా కనిపించింది .శతాబ్దాల చరిత్రను మోస్తున్న ఈ క్షేత్రంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, బిల్వార్చనలు, ప్రత్యేక అలంకరణలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి లింగోద్భవ కాలంలో జరిగిన ప్రత్యేక పూజల్లో మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ క్షేత్రానికి ఉన్న పౌరాణిక విశిష్టత భక్తుల విశ్వాసాన్ని మరింత బలపరుస్తోంది. భస్మాసురుడిని మహావిష్ణువు మోహిని అవతారంలో సంహరించిన ప్రదేశంగా ఈ పర్వతానికి "మోహనాచలం" అనే పేరు వచ్చినట్లు స్థలపురాణం చెబుతోంది. మహావిష్ణువు మోహిని రూపం, పరమేశ్వరుని తేజస్సుల సమ్మిళిత స్వరూపమే భైరవేశ్వరుడని భక్తుల నమ్మకం. దేవాలయ ముఖమండపంలో ఉన్న శకం 1265 (క్రీ.శ. 1343) నాటి శాసనం ఈ క్షేత్ర ప్రాచీనతకు సాక్ష్యంగా నిలుస్తోంది. ఇక్కడి "మోకాలి పూజ" ప్రత్యేకత విశేషం. భైరవుని అనంత విస్తారాన్ని అక్క పప్పూరమ్మ ఆపిన గాథ ఆధారంగా, మొదటి పూజ మోకాలికి జరపడం ఆనవాయితీగా కొనసాగుతోంది. కొండ దిగువన ఉన్న అక్క పప్పూరమ్మ ఆలయాన్ని ముందుగా దర్శించుకుని, ఆపై భైరవేశ్వర స్వామిని దర్శించుకోవడం భక్తుల సంప్రదాయంగా మారింది. ఈ విశిష్టతలు, మహిమలు ఉండడం వల్ల మోపూరి భైరవేశ్వరునికి భక్తులు మొక్కుకున్న మొక్కులు తీర్చుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కొందరు రుద్రాభిషేకాలు నిర్వహించగా, మరికొందరు అన్నదాన కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తుంటారు. అంతేకాకుండా కుటుంబ సమేతంగా వచ్చి ప్రత్యేక పూజలు చేయించడం గమనార్హం. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయగా...వైద్య సిబ్బంది ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించి అత్యవసర సేవలు అందుబాటులో ఉంచారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు, కార్య నిర్వహులు భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. మొత్తం మీద మహాశివరాత్రి నాడు మోపూరి భైరవేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు భక్తి, చరిత్ర, సంప్రదాయాల సమ్మేళనంగా వైభవంగా కొనసాగాయి.

# అమరులైన వీర జవాన్లకు శ్రద్ధాంజలి



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** పత్తికొండ రూరల్ సీఐ పులిఆధ్వర్యంలో పుల్వామా దాడి ఘటనలో అమరులైన వీర జవాన్లకు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్‌తో పాటు ఆర్.ఎస్.ఎస్ బజరంగ్దళ్, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# పౌష్టికాహార ప్రాధాన్యంపై అవగాహన

**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వెలసిన పవిత్ర క్షేత్రం సేవాఘడ్‌లో బంజారా సమాజ ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పలు అంశాలపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. సీడీపీఓ ఎల్లమ్మ, సూపర్వైజర్లు కె.షాహీదా, గౌరీ, కృష్ణవేణి, లక్ష్మీనారాయణమ్మ, పద్మ, దస్తగిరమ్మ, రాజేశ్వరి, రామలక్ష్మి ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రాధాన్యంపై ఏర్పాటు చేసిన స్టాల్ అందరినీ ఆకట్టుకుంది. అందుబాటులో కారు చౌకగా దొరికే పండ్లు, కూరగాయలతో ఎటువంటి ఆహారం తయారు చేసుకోవచ్చు, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోనాలను వివరిస్తూ వివిధ రకాల వంటలు తయారు చేసి ప్రదర్శించారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ఫలితాల గురించి చైతన్యం తీసుకువచ్చారు. అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తరువాతే పెళ్లి చేయాలని, అప్పటి వరకు బుద్ధిగా చదుకునేలా చూడాలని కోరారు. 18 ఏళ్లలోపు అమ్మాయిలకు శారీరక ఎదుగుదల ఉండదని, బాల్య వివాహం చేస్తే ప్రాణానికే ప్రమా దం సంభవించే అవకాశం లేకపోలేదని హెచ్చరించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల్లో లభించే సేవల గురించి అందరికీ అర్థమయ్యేలా వివరించారు.

# గంగమ్మ దేవత దీవెనలతో ప్రజలందరూ చల్లంగా ఉండాలి



లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం: గంగమ్మ దేవత దీవెనలతో ప్రజలందరూ చల్లంగా ఉండాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, ఆకాంక్షించారు. గంగమ్మ జాతర సందర్భంగా స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి కుటుంబం సమేతంగా, స్థానిక సర్పంచ్ గడ్డం కళ్యాణి ప్రభాఖర్ రెడ్డితో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆదిములం వంశీయులు అయిన చంద్ర, గంగయ్య, రెడ్డి శేఖర్ లు వారికి దృశ్యాలు వాళ్లతో సత్కరించి ఆలయ మర్యాదలతో తీర్థప్రసాదాలను అందజేశారు. గంగమ్మ తల్లి ఆశీస్సుల తో మంచి వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం హస్నాపురం శివాలయంలో అభిషేక పూజల్లో పాల్గొని పరమేశ్వరుడికీ పూజలు నిర్వహించారు. మర్రిచెట్టు వద్ద వలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సుదర్శన్ రెడ్డి కుటుంబం సమేతంగా స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది మంది పేకాటరాయళ్ల అరెస్టు

- డ్రోన్ సాయంతో పట్టుకొన్న పోలీసులు



**గుత్తి - సూర్య వాస్తవం:** అనంతపూర్ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు గుంతకల్ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీనివాసులు ఉత్తర్వులు మేరకు గుత్తి ఇన్‌స్పెక్టర్ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్, ఎస్ఐ అమీర్ ఖాన్, సిబ్బందితో ఆదివారం రాబడిన సమాచారం మేరకు గుత్తి మండలం అబ్బేదొడ్డి గ్రామ శివారులలో కంపచెట్లలో పేకాటాడుతున్న ఎనిమిది మందిని డ్రోన్ సాయంతో గుర్తించి పట్టుకొన్నారు. వారి వద్ద నుంచి రూ. 13,200 అమౌంట్ సీజ్ చేసి కేసు నమోదు చేశారు.




# "తిమ్మరాజుపల్లి టీవీ" 'టీవీ వీడియో సాంగ్' రిలీజ్

న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్‌తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా "తిమ్మరాజు పల్లి టీవీ". తేజ వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్స్ గా పరిచయ మవుతున్నారు. "తిమ్మ రాజుపల్లి టీవీ" చిత్రంతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయ మవుతున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ రోజు "తిమ్మరాజుపల్లి టీవీ" సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'టీవీ వీడియో సాంగ్' రిలీజ్ చేశారు. టీవీ, డిష్ వచ్చిన కొత్తలో పల్లెటూరి ప్రజలు ఎంత ఆసక్తిగా ఆ ప్రసారాలు చూశారో ఈ పాటలో చిత్రీకరించారు. టీవీ ఇంటికి వచ్చిన రోజు ఆ ఇంటివారికే కాదు ఆ ఊరిలో టీవీ లేని వారందరికీ పండుగ రోజే. ఊరిలో మొదట టీవీ కొనడం మామూలు గొప్పకాదు, టీవీ ఉన్న ఇంటికి వెళ్లి మిగతా వారంతా సీరియల్స్, సినిమాలు చూసేవారు. ఈ సందడిని పాటలో తెలియజేస్తూ సనరే సాహిత్యాన్ని అందించారు. వంశీకాంత్ రేఖన సంగీతాన్ని అందించగా, స్వరాజ్ కీర్తన్ పాడారు. 'టీవీ వీడియో సాంగ్' ఎలా ఉందో చూస్తే - 'సూడు సూడు సిత్తరాలు, నట్టింట్లోకొచ్చె సినిమా హాలు, సూడు సూడు సీరియళ్లు, మరి చాలవంట రెండు కళ్లు, ఎవడంటా మొట్టమొదట టీవీ తెచ్చింది, ఊరంతా మోతమోగాలా, తెరమీద చిందులకు మతిపోయిందంటూ, పడనోళ్ల గుండె పగిలి గుక్కె పట్టి ఏడ్చేయాల....' అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట.

నటీనటులు - సాయి తేజ్, వేద జలంధర్, ప్రదీప్ కొట్టె, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేష్, సత్యనారాయణ, లతీష్, తదితరులు

టెక్నికల్ టీమ్:కాస్ట్యూమ్స్ డిజైనర్ - విశాల్య ఆర్ట్ డైరెక్టర్ - సుధీర్ మాచర్ల బిజినెస్ హెడ్ అండ్ మార్కెటింగ్ -చౌహాన్క్రియేటివ్ ప్రొడ్యూసర్- రితికేష్ గోరక్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - కేఎల్ మదన్డీవోపీ - అక్షయ్ రామ్ పొడిశెట్టి, మ్యూజిక్ - వంశీకాంత్ రేఖన,సీఈవో - రహస్య కిరణ్ పీఆర్ఓ - జీఎస్ కే మీడియా (సురేష్ - శ్రీనివాస్)కో ప్రొడ్యూసర్ - తేజ వేల్పుచర్ల ప్రొడ్యూసర్ - కిరణ్ అబ్బవరం రచన, ఎడిటింగ్, దర్శకత్వం - వి. మునిరాజు

# "కపుల్ ఫ్రెండ్లీ" విజయం నాపై బాధ్యత పెంచింది : హీరో సంతోష్ శోభన్



"కపుల్ ఫ్రెండ్లీ" విజయం నాపై బాధ్యత పెంచింది, థియేటర్స్ లో హౌస్ ఫుల్ బోర్డ్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది - హీరో సంతోష్ శోభన్

హైదరాబాద్ బ్యూరో : సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా రీసెంట్ గా థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి సూపర్ హిట్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో ఈ సినిమా ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా డే 1 వరల్డ్ వైడ్ 1.89 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లు దక్కించుకుంది. "కపుల్ ఫ్రెండ్లీ" చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించింది. అజరు కుమార్ రాజు.పి ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించారు. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఏపీ, తెలంగాణలో రిలీజ్ చేశారు. ఈ రోజు ఈ సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో

హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ - థియేటర్స్ ముందు హౌస్ ఫుల్ బోర్డ్స్ కనిపించాలి అనేది మా కల. ఈ రోజు ఇన్ని హౌస్ ఫుల్ బోర్డ్స్ చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది. ఇలాంటి సక్సెస్ కోసం కొన్నేళ్లుగా వేచి చూస్తున్నా. ఒక మంచి కథను హానెస్ట్ గా తెరకెక్కిస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని మరోసారి ప్రూవ్ అయ్యింది. నా ఫ్యామిలీ లాంటిది యూవీ సంస్థ. మా అజయ్ అన్నకు ఈ సక్సెస్ క్రెడిట్ మొత్తం ఇవ్వాలి. మా కంటే ఎక్కువ ఎనర్జీతో మా ధీరజ్ థియేటర్స్ విజిట్ కు వస్తున్నారు. మానస ఇంకా మరెన్నో మంచి మూవీస్ చేస్తుంది. ఆమె మా సినిమాకు ప్రాణంలా నిలిచింది. ఒక మంచి దర్శకుడు అశ్విన్ ను తెలుగు ఇండస్ట్రీకి పరిచయం చేశామనే అప్రిషియేషన్స్ వస్తున్నాయి. కపుల్ ఫ్రెండ్లీ విజయం ఒక బాధ్యతను ఇచ్చింది. ఈ బాధ్యతను గుర్తుపెట్టుకుంటూ మీకు నచ్చే మంచి మూవీస్ చేయాలనుకుంటున్నా. అన్నారు.

నటీనటులు - సంతోష్ శోభన్, మానస వారణాసి, తదితరులు

టెక్నికల్ టీమ్:ఆర్ట్ -మైఖేల్ బీఎఫ్ఏ,ఎడిటర్ -గణేష్ శివ.డీవోపీ - దినేష్ పురుషోత్తమన్,మ్యూజిక్ - ఆదిత్య రవీంద్రన్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - ఎస్ఎస్ వర్మ సమర్పణ -- యూవీ క్రియేషన్స్ నిర్మాణం - యూవీ కాన్సెప్ట్స్, అజరు కుమార్ రాజు. పి.పీఆర్ఓ - జీఎస్ కే మీడియా (సురేష్ - శ్రీనివాస్) రచన, దర్శకత్వం - - అశ్విన్ చంద్రశేఖర్



# సూపర్-8కు భారత్

## - టి20 ప్రపంచకప్‌లో పాక్‌పై ఘన విజయం
## - ఇషాన్ కిషన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్



కొలంబో : టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఆదివారం పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం సాధించింది. గ్రూప్-ఏలో కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో సమిష్టిగా రాణించిన టీమిండియా 61 పరుగుల భారీ తేడాతో గెలుపు సొంతం చేసుకుంది. ఈ విజయంతో ప్రపంచకప్‌లో సూపర్ఎయిట్ బెర్త్ ఖాయం చేసుకుంది. ఇషాన్ కిషన్ (77, 40 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధనాధన్ అర్థ సెంచరీతో చెలరేగటంతో తొలుత భారత్ 175/7 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (32, 29 బంతుల్లో 3 ఫోర్లు), శివం దూబె (27, 17 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), తిలక్ వర్మ (25, 24 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. ఛేదనలో పాకిస్తాన్ 18 ఓవర్లలోనే చేతులెత్తేసింది. భారత బౌలర్లు సమిష్టిగా విజృంభించారు. హార్దిక్, బుమ్రా, వరుణ్, అక్షర్ రెండేసి వికెట్లు పడగొట్టగా పాకిస్తాన్ 114 పరుగులకే కుప్పకూలింది. పాక్ తరఫున ఉస్మాన్ ఖాన్ (44, 34 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), షహీన్ షా అఫ్రిది (23 నాటౌట్, 19 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. ఇషాన్ కిషన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. పరుగుల పరంగా భారత్‌కు పాకిస్తాన్‌పై ఇదే భారీ విజయం. వర్డల్‌కప్‌లో పాకిస్తాన్‌పై భారత్ విజయాలు 8-1గా నిలిచింది. ఇప్పటి వరకూ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన భారత్ 6 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉంది. గ్రూప్ దశలో ఆఖరు మ్యాచ్‌లో బుధవారం నెదర్లాండ్స్‌తో భారత్ తలపడుతుంది.

ఆదివారం టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్‌లో అభిషేక్ శర్మ (0) పాక్ కెప్టెన్ సల్మాన్ ఉచ్చులో పడ్డాడు.కానీ, మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ (77) దుమ్మురేపాడు. షహీన్ షా అఫ్రిదికి సిక్సర్‌తో స్వాగతం పలికిన ఇషాన్ కిషన్.. పవర్‌ప్లేలో రెచ్చిపోయాడు. 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 27 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. తిలక్ వర్మ (25)తో కలిసి రెండో వికెట్‌కు 46 బంతుల్లో 87 పరుగులు జోడించాడు. 10 ఫోర్లు, 3 సిక్సర్లతో పాక్ బౌలర్లను ఒత్తిడిలో పడేసిన ఇషాన్ సెంచరీ దిశగా సాగాడు. ఆయుబ్ ఓవర్లో కిషన్ వికెట్ కోల్పోయాడు. కిషన్ అవుటయ్యే సరికి భారత్ స్కోరు 88/2 కాగా.. అందులో కిషన్ ఒక్కడే 77 పరుగులు చేశాడు. తరువాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (32), తిలక్‌లు 38 పరుగుల భాగస్వామ్యంతో మెరిసి భారీ స్కోరుకు పునాది వేశారు. కానీ స్పిన్నర్ ఆయుబ్ ఇన్నింగ్స్ 15వ ఓవర్లో వరుస బంతుల్లో తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య (0)ను సాగనంపి గట్టి దెబ్బకొట్టాడు. సూర్య తనదైన దూకుడు చూపించకపోయినా.. తొలుత తిలక్‌తో, ఆ తర్వాత దూబెతో కీలక భాగస్వామ్యాలు నిర్మించాడు. శివం దూబె (27), రింకు సింగ్ (11 నాటౌట్) ఆఖరు ఓవర్లో 16 పరుగులు పిండుకుని భారత్‌కు 175 పరుగుల స్కోరు అందించారు. పాక్ బౌలర్లలో ఆయుబ్ (3/25) మూడు వికెట్లతో మాయ చేయగా.. సల్మాన్ (1/10), ఉస్మాన్ (1/24), షహీన్ షా అఫ్రిది (1/31) తలా ఓ వికెట్ పడగొట్టారు.



## వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి

### - ఏఐసీసీ మెంబర్ జె.లక్ష్మి నరసింహ యాదవ్



**కర్నూలు - సూర్య వాస్తవం:** ఈ నెల 17వ తేదీన కర్నూల్ జిల్లా కొడుమూరు నియోజకవర్గం నందలి గార్గేయపురం గ్రామంలో సాయంత్రం 4 గంటలకు వైస్ షర్మిలా రెడ్డి యాత్ర ఉంటుందని అలాగే 18వ తేదిన నంద్యాల జిల్లాలో కానాలపల్లి గ్రామములో ఉదయం 10 గంటలకు వై ఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా రచ్చబండ కార్యక్రమం జరుగుతుందని, అదేరోజు సిరివెళ్ల పట్టణంలో సాయంత్రం 5 గంటలకు ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర జరుగుతుందని ఏఐసీసీ కాంగ్రెస్ నాయకులు జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ తెలియ చేశారు. లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రతో ఉన్నదని తెలిపారు. పేదల ఉపాధి పై దాడి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని,ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు గ్రామ గ్రామంలో, ఉద్యమ రూపంలో పోరాటం చేయాలని, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ సంరక్షణ యాత్ర చేపడుతున్నట్లు తెలియజేశారు. కావున ఉపాది హామీ పరిరక్షణ యాత్రను కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, వైస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, వైస్ షర్మిలా రెడ్డి అభిమానులు జయప్రదం చేయాలని ఏఐసీసీ సభ్యులు, జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ పిలుపునిచ్చారు.

## స్తంభాలగిరి స్వామికి బంగారు హారం బహూకరణ



**డక్కిలి - సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన దేవుని వెలంపల్లి శ్రీ శ్రీ స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి వార్లకు వెంకటగిరికి చెందిన కరకంబాడి షణ్ముగం కృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు షణ్ముఖం దంపతులు 18 గ్రాముల బంగారు హారాన్ని గ్రామ పెద్ద డక్కిలి మండల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, ఆలయ కార్య నిర్వహణ శ్రీనివాసరావు ఆలయ పూజారి పోలయ్య స్వామి ,డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ సమక్షంలో ఆలయానికి హారాన్ని అప్పజెప్పారు. డక్కిలి టిడిపి మండల అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి అన్నదానానికి 10116 నగదును అందజేశారు. పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమానికి విరివిగా సహాయ సహకారాన్ని అందించడం జరిగింది. మహాశివరాత్రికి వచ్చిన భక్తులకు ఎన్సిసి స్టూడెంట్స్ సేవలను అందించారు.

## స్తంభాలగిరి దర్శనానికి పోటెత్తిన భక్తులు

### - శివ నామస్మరణంతో దేవుని వెల్లంపల్లి





**డక్కిలి- సూర్య వాస్తవం:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని దేవుని వెల్లంపల్లి ప్రముఖ శివాలయం శ్రీశ్రీ స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలో వేకువజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుండి ప్రత్యేక పూజల్లో పాల్గొని తమ భక్తిప్రవృత్తులు చాటుకున్నారు. స్వామివార్లకు వెంకటగిరి టౌన్ కి చెందిన కరకంబాడి కృష్ణమూర్తి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు షణ్ముఖం దంపతులు 18 గ్రాముల బంగారు హారాన్ని వితరణ చేశారు. సాయంత్రం వరకు సుమారు పదివేల మంది భక్తులు శివపార్వతులను దర్శించుకున్నారు. శివరాత్రి జాగరణకు మరో 5000 మంది రావడం జరిగింది.ఆలయంలో రాత్రంతా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు,కోలాటం, హరికథలు నిర్వహించారు. శివపార్వతులకు కళ్యాణం అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. కళ్యాణ ధర్మకర్తలుగా వేముల తిరుపాల్ నాయుడు, పోలవరం గోపాల్ నాయుడు ఉన్నారు. ఆలయంకు వచ్చినభక్తులకు అన్నదానం, వసతి సౌకర్యాలను అలయ కార్యనిర్వాదికారి శ్రీనివాసరావు, గ్రామ పెద్ద టిడిపి సీనియర్ నాయకులు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, గ్రామ పెద్దలు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను దగ్గరుండి నిర్వహించారు. తహశీసిల్దార్ శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్, డక్కిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు ఆలయంకు వచ్చిన భక్తులకు సేవలందించారు.

# ప్రజల భద్రతే మా ప్రాధాన్యత..

- జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు మార్చ్ పాస్ట్
- రాయచోటి వీధుల్లో పోలీసుల కవాతు
- పట్టణ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడమే లక్ష్యం



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని చాటిచెబుతూ, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, శనివారం రాయచోటి పట్టణంలో పోలీసులు 'మార్చ్ పాస్ట్' (కవాతు) నిర్వహించారు.పోలీసింగ్'లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం పట్టణ ప్రజల్లో ధైర్యాన్ని, భద్రతా భావాన్ని నింపింది.



**కవాతు సాగిన మార్గం**

రాయచోటి పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఈ పోలీసు బలగాల కవాతు, ప్రధాన కూడళ్ల గుండా సాగింది.శ్రీ వీరభద్ర స్వామి ఆలయం ప్రధాన మార్కెట్ ప్రాంతం ఠాణా సర్కిల్ రవి థియేటర్ సెంటర్, బంగ్లా సర్కిల్, శివాలయం చెక్ పోస్ట్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా తిరిగి పోలీస్ స్టేషన్ వరకు కవాతు నిర్వహించారు.

ఈ సందర్భంగా రాయచోటి పట్టణ సీఐ బి.వి. చలపతి మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు విష్ణువర్ధన్, జహీర్, ఇతర పోలీసు సిబ్బంది, సాయుధ బలగాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మదరస రబ్బానియా

# " సాలానా తాలిమి జల్సా - ఖత్మే ఖుర్ ఆన్" వార్షికోత్సవాలు






**కదిరి - సూర్య వాస్తవం:**

కదిరి పట్టణంలోని స్థానిక కాలేజీ రోడ్డు, జెండామాను వీధిలో ఉన్న మదరస రబ్బానియా 21వ వార్షికోత్సవములు ఘనంగా నిర్వ హించారు. హజ్రత్ మౌలానా ఫక్రుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగా కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.యస్. దిల్షాదున్నిసా, తెలుగు దేశం నాయకులు కె.యస్. బహావుద్దీన్, 31వ వార్డు కౌన్సిలర్ బీబిజాన్ మదరస కార్యదర్శి హాజీ అత్తార్ మహబూబ్ బాషా, కోశాధికారి పి. అజీం ఖాన్, ఉప కార్యదర్శి అన్వర్ బాషా, హాఫీజ్ అహమ్మద్ హుస్సేన్, దాల్ మిల్ టి. నౌషాద్, చాంద్ బాషా, బాబ్ జాన్, మదరస మౌలి మాలు పాల్గొన్నారు. మదరస కార్యదర్శి హాజీ అత్తార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ మదరస రబ్బా నియా కదిరి పట్టణంలో దాదాపు 21 సంవత్సరాల నుండి నడుపుతున్నామని, ఇప్పటి వరకు ఎంతో మంది ముస్లిం పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని, రెండు వందలకు పైగా విద్యార్థినీ విద్యార్థులు ఖుర్ ఆన్ పఠనం పూర్తి చేశారని, ఈ సంవత్సరం 10 అమ్మాయిలు, నలుగురు అబ్బాయిలు, నలుగురు మహిళలు మొత్తం 18 మంది పూర్తి చేశారన్నారు. మౌలానా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ మదరస రబ్బానియాలో పిల్లల నడవడిక చదువు చాలా బాగుందని, మదరస నందు ఖుర్ ఆన్ పఠనంతో పాటు క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం, ఇతరుల పట్ల ప్రేమ అభిమానం కలిగి వుండాలని నేర్పుతారన్నారు.

ముఖ్య అతిథి కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్ కె.యస్. దిల్షాదున్నిసా అమ్మాయిలను ఉద్దేశించి మాట్లాడుతూ "అమ్మాయిలు ఇక్కడ నేర్చుకున్న మంచి విషయాలు జీవితాంతం గుర్తు పెట్టుకొని భవిష్యత్తులో మంచి పేరు సంపాదించుకోవాలని" కోరారు. కె.యస్. బహావుద్దీన్ అబ్బాయిలను ఉద్దేశించి మాట్లాడుతూ "మదరసాలలో నేర్చుకున్న క్రమశిక్షణ మరిచిపోకుండా, ఇతరులతో కలిసిమెలిసి స్నేహ పూర్వకంగా మెలగాలని, భవిష్యత్తులో చెడు వ్యసనాలకు బానిస కావద్దని" హితవు పలికారు. మదరస విద్యార్థులు ఖుర్ ఆన్ సందేశాలు, రంజాన్ నెల ప్రాముఖ్యత, పెద్దల పట్ల వ్యవహార శైలి, శ్లోకాలు ఆల పించారు. ఖుర్ ఆన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు దివ్య ఖుర్ ఆన్, బురఖాలు, బట్టలు అందజేశారు. పరీక్షలలో ప్రతిభ కనపరచిన వారికి బహుమతులు అందజేశారు.

## కన్నుల పండుగలా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం

### - కందిమల్లయ్యపల్లె పురసంస్థానం నుంచి సారే చీర

బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం: మహాశివరాత్రి మహోత్సవంలో భాగంగా శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవం నూతన మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి ధర్మపత్ని ఉమాదేవి గార్ల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ తంతును వేదమంత్రాల మధ్య పురోహితులు నిర్వహించారు. కల్యాణనికి సంబందించిన పట్టువస్త్రాలు పసుపు కుంకుమ కందిమాల్లాయపల్లె పుర ప్రజలు మేళతాళాలతో గ్రామ పుర వీధుల గుండా ఆలయ ప్రధాన ఆచార్యులకు అందజేశారు.. కల్యాణ మహోత్సవంలో మఠాధిపతుల సోదరులు వీరంబోట్లయ్య దత్తాత్రేయ దంపతులు బావమరిది పీపీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు. కల్యాణనికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు విచ్చేసి కళ్యాణాన్ని తిలకించారు..



## ఘనంగా కాశీవిశ్వేశ్వర రథోత్సవం



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తిలోని ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో ఉన్న కాశీ విశ్వేశ్వరస్వామి రథో త్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాశీవిశ్వేశ్వర శివాలయంలో శివరాత్రి సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు,అభిషేకాలు ని ర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివయ్య మొక్కులు తీ ర్చు కున్నారు. ఆదివారం సాయంత్రం 6:30కు శివపార్వ తులను అందం గా అలంకరించి రథంపై ప్రతిష్టించారు. వందలమంది భక్తుల నడుమ మహాశివరాత్రి పురస్కరించుకుని శివుని రథోత్సవం అంగరంగ వైభ వంగా జరిగింది. శ్రీ కాశీ విశ్వేశ్వర దే వాలయం నుంచి రథా న్ని పట్టణ పురవీధుల గుండా లాగారు.భక్తు లు భారీగా తరలివచ్చి హరి హర మహాదేవ శంభో శంకర అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఎక్కడ చూసినా భక్తుల సందడే నెలకొంది. మొత్తంగా రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )